నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
బుధవారం | జూన్ 19, 2019 | పేజీలు 8

## సౌజన్య కుమారికి జెఎన్టీయుకె 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ'



మేజర్‌న్యూస్, కాకినాడ : ప్రకాశం జిల్లా చీరాలలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ సిఎస్ఈ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వై.సౌజన్య కుమారికి జెఎన్టీయుకె 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' ప్రధానం చేసింది. పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు వై.సౌజన్య కుమారి సిద్ధాంత వ్యాసం "టెక్చర్ ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్రమ్ టెక్చర్ యూనిట్ అండ్ లోకల్ బైనరీ ప్యాటర్న్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. వై.సౌజన్య కుమారి తన సిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సిఎస్ఈ ఐటి విభాగం డీన్ డా.వి.విజయకుమార్ మరియు కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.సిహెచ్.సత్యనారాయణ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## విమల కుమారికి ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ విభాగంలో పిహెచ్‌డి



మేజర్‌న్యూస్, కాకినాడ : విజయనగరంలోని ఎంవిజిఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసిఈ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.విమల కుమారికి జెఎన్టీయుకె పిహెచ్‌డి లభించింది. పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు జి.విమల కుమారి సిద్ధాంత వ్యాసం "నోవల్ అండ్ ఎఫీషియంట్ టెక్నిక్స్ ఫర్ ఇమేజ్ డీనాయిసింగ్ అండ్ కంప్రెషన్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. జి.విమల కుమారి తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీలోని ఏయు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.జి.శశిభూషణరావు మరియు కాకినాడలోని జెఎన్‌టియుకె నానో టెక్నాలజీ ప్రోగ్రాం డైరెక్టర్ డా.బి.ప్రభాకరరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.